

# శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మం గారి


# జీవిత చరిత్ర, కాలజ్ఞానం




నిత్ర పబ్లికేషన్స్



# వి షయ సూ చి క



**పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానం..... 10-14**

**శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి గారి జీవిత చరిత్ర .. 15-66**

బ్రహ్మంగారి పుట్టుక ........................................ 17
తల్లికి చేసిన జ్ఞానబోధ ........................................ 20
గృహ నామం ........................................ 22
బ్రహ్మం గారికి గల ఇతర పేర్లు........................................ 23
అచ్చమ్మకు చెప్పిన కాలజ్ఞానం........................................ 26
అచ్చమ్మ కుమారుడికి దృష్టిని ప్రసాదించడం........................ 29
బనగానపల్లె నవాబును దర్శించటం ........................ 30
బనగానపల్లె నవాబుకు జ్ఞానబోధ ........................................ 31
పోలేరమ్మతో బ్రహ్మంగారు నిప్పును తెప్పించుట .................. 32
బ్రహ్మంగారు చనిపోయిన వ్యక్తిని బ్రతికించుట .................. 36
గోవిందమ్మగారితో స్వాములవారి వివాహము...................... 38
వీరబ్రహ్మం దంపతులు వివిధ క్షేత్రాలను దర్శించుట ............. 41
సిద్ధయ్యను శిష్యునిగా చేసుకొనుట........................................ 43
బ్రహ్మంగారిపై ఆరోపణ........................................ 45

నిత్ర తెలుగు క్యాలెండర్

# పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానం



కాలజ్ఞానం అంటే భవిష్యద్దర్శనం అన్నమాట. భవిష్యత్తును దర్శించడం యోగులకు, ఋషులకు సాధ్యమే. మన పురాణ పురుషుల సంగతి వదిలేసినా, చరిత్రకు అందిన వారిలోనూ ఇలా భవిష్యద్దర్శనం చేసిన వారు ఉన్నారు.

ఇతర దేశాలలోనూ భవిష్యత్‌ను తెలుసుకొని, జరగబోయేవి ముందే చెప్పిన మహనీయులు లేకపోలేదు. వీరిలో ప్రపంచానికి తెలిసిన ప్రముఖుడు నాస్ట్రోడామస్ అయితే తెలుగువారికి ఎక్కువగా తెలిసింది వీరబ్రహ్మేంద్రస్వామి.

నిత్ర తెలుగు క్యాలెండర్



నాస్ట్రోడామస్‌నే ఉదాహరణగా తీసుకుంటే .... హిట్లర్, నెపోలియన్ వంటి ప్రముఖుల ప్రస్తావన నాస్ట్రోడామస్ జోస్యంలో కనిపిస్తుంది. రాజీవ్ గాంధి హత్య, ప్రపంచ వాణిజ్య భవన సముదాయం కూల్చివేత వంటి విపత్కర సంఘటనలకు నాస్ట్రోడామస్ జోస్యాలు కొన్నింటికి అన్వయం కుదురుతుంది. మరి ఆయన చెప్పింది వీరి గురించేనా? అనేది స్పష్టంగా చెప్పలేము. అయితే, వీటిని ఎక్కువమంది నమ్ముతారు.

వీరబ్రహ్మేంద్రస్వామి చెప్పిందీ ఇలాంటివే! నాస్ట్రోడామస్ ప్రపంచ వ్యాప్తంగా జరిగే పరిణామాలను దర్శించారని ఆయన జోస్యాలను నమ్మిన వారు భావిస్తున్నట్టే, రాష్ట్రంలో అనేక సంఘటనల గురించి వీరబ్రహ్మేంద్ర

నిత్ర 2021 క్యాలెండర్ నిత్ర తెలుగు క్యాలెండర్
bit.ly/telugucalendar2020

# శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి గారి జీవిత చరిత్ర



నిత్య 2021 క్యాలెండర్
నిత్ర తెలుగు క్యాలెండర్
bit.ly/telugucalendar2020

ఈ భక్తియే మహా గొప్ప వస్తువు. దీనికి సమానమైనది, దీనివలె పవిత్రమైనది ముల్లోకములలో లేదు. ఈ భక్తి జగదీశ్వరునియందు అధికమై ప్రీతి గల్గినవారికి మాత్రము గల్గును. ఇతరులకు కలుగదు. వేలకొలది మనుషులలో ఒక్కడు మోక్షము సిద్ధించుటకై ప్రయత్నించును. అట్లు ప్రయత్నించు వారిలో ఒకరు మాత్రమే భక్తితో ఉండును. అతను మాత్రమే పరమాత్మను తెలుసుకొని ముక్తిని పొందును. భక్తితో మాత్రమే శాశ్వతమైన మోక్షమును సాధించవచ్చును. కావునా భక్తి మార్గములో మీ మనస్సును నిలిపి ముక్తిని పొందగలరు అని ఆ గ్రామ ప్రజలకు తెల్పగా వారు సంతోషించి స్వామివారిని కరుణా కటాక్షములు పొందారు.

## బ్రహ్మంగారు చనిపోయిన వ్యక్తిని బ్రతికించుట

కొంతకాలం తరువాత బ్రహ్మంగారి కందిమల్లయపాలెం విడిచి తిరిగి దేశాటన సాగించాడు. అలా పెద్దకొమెర్ల అనే ఊరు చేరుకుని అక్కడ నివసించసాగారు. అతను అక్కడ సామాన్య జీవితం ప్రారంభించారు. ఆ ఊరిలో ఒక భూస్వామి వ్యాధి బారినపడి మరణించగా అతనును శ్మశానానికి తీసుకు వెళుతున్న సమయంలో బ్రహ్మంగారు తన ఇంటి ముంగిట నుండి చూసి 'ఏమైందని' అని అడిగాడు. వారు 'అతడు మరణించాడు. శ్మశానానికి తీసుకు వెళుతున్నాం ' అని బదులు చెప్పారు. కానీ బ్రహ్మంగారు **'ఇతడు మరణించలేదుకదా ఎందుకు తీసుకు వెళ్ళడం ఇతనిని దింపుడు కళ్ళెం వద్ద దించండి'** అని చెప్పి వారి వెంట

నిత్య 2021 క్యాలెండర్ నిత్య తెలుగు క్యాలెండర్

గురించి తన కాలజ్ఞానంలో సుస్పష్టంగా వివరించి, జనులందరిని సన్మార్గంలో నడువమని బోధించాడు.

## గోవిందమ్మగారితో స్వాములవారి వివాహము


బ్రహ్మంగారి బోధలు విని పెద్దకొమెర్ల లోని ప్రజలు అతని అనుచరులుగా మారారు. ఆ ఊరిలోని శివకోటయ్యాచార్యులనే విశ్వ



నిత్ర 2021 క్యాలెండర్
నిత్ర తెలుగు క్యాలెండర్
bit.ly/telugucalendar2020

కాని తప్పని సరి పరిస్థితిలో గురువుగారి మహిమ చూపటానికి ఒకటి ప్రదర్శిస్తాను. మీరు పెద్ద బండ రాయిని తెప్పించండి' అన్నాడు. సిద్దయ్య అక్కడి వారికి ఆపద కలగకూడదని ఖాళీ ప్రదేశానికి వెళ్ళి అక్కడ ఆబండను పెట్టించి గురువుగారిని తలచుకుని సలాం చేశాడు. సలాం చేసిన వెంటనే ఆ బండ ముక్కలైంది. అది చూసి నవాబు తన తప్పు తెలుసుకొని జ్ఞానబోధ చేయమని కోరగా సిద్దయ్య అది తనపని కాదని తన గురువుగారు తగిన సమయం వచ్చినప్పుడు చేస్తారని చెప్పి తిరిగి వెళ్ళాడు.

## కక్కయ్యను శిష్యునిగా చేసుకొనుట



బ్రహ్మంగారు తనశిష్యుడు సిద్దయ్యకు యోగవిద్య కుండలినీశక్తి శరీరంలోని యోగచక్రాలు గురించి వివరిస్తూ శరీరం ఒకదేవాలయమని అందులో దేవతలుంటారని కుండలినీ శక్తిని జాగృతం చేయడం ద్వారా వారిని దర్శించవచ్చని వివరిస్తుండగా కక్కయ్య అనే వ్యక్తి ఇదంతా విన్నాడు. కక్కయ్య శరీరంలోని అద్భుతాలు చూడాలన్న ఆతురతతో ఇంటికి వెళ్ళాడు. ఇంట్లో అతని భార్య నిద్రించడం చూడగానే ఆమె శరీరంలో దేవతలను చూడాలని ఆమెను ముక్కలుగా నరికి వేశాడు.

నిత్య తెలుగు క్యాలెండర్



## ఈశ్వరమ్మ జననాన్ని సూచించుట

పుత్రుడు గోవిందాచార్యుల స్వామికి బ్రహ్మంగారు సమాధికి ముందు కాలజ్ఞానాన్ని బోధిస్తారు. మఠం బాధ్యతను నీవే స్వీకరించవలసి వుంది. నేను ఈ దినము సమాధి నిష్ఠలో ప్రవేశించేందుకు నిశ్చయించుకున్నాను. నీ సోదర సోదరీమణులను జాగ్రత్తగా సంరక్షించుకో. నీకొక రహస్యాన్ని తెలియజేస్తున్నాను. నీ గర్భవాసంలో పరమేశ్వరియే జన్మిస్తుంది. ఆమె భూత, భవిష్యత్, వర్తమానములను తెలిసిన బ్రహ్మజ్ఞాని. ఈ కలియందలి

నిత్య 2021 క్యాలెండర్ నిత్య తెలుగు క్యాలెండర్
bit.ly/telugucalendar2020

# బ్రహ్మంగారి వంశ వృక్షం




నిత్య తెలుగు క్యాలెండర్
bit.ly/telugucalendar2020

# బ్రహ్మంగారి కాలజ్ఞానం




నిత్ర 2021 క్యాలెండర్
నిత్ర తెలుగు క్యాలెండర్
bit.ly/telugucalendar2020



అనే విషయ విభాగం ఉంది. ఇందులో స్థానం సంపాదించుకొన్న అన్ని అధ్యాయాలూ బ్రహ్మంగారు వ్రాసినవి కావు. ఆయన శిష్యులూ, కుమారులూ వ్రాసినవి కూడా కొన్ని ఉన్నాయి.

ఏదేమైనా కాలజ్ఞానాన్ని వివరంగా అర్థం చేసుకోవడం కొంచెం కష్టమే. ఈ గ్రంథం 350 సంవత్సరాల నాటి రాయల సీమ మాండలికంలో గ్రాంథికశైలి మిశ్రమంగా వ్రాయబడింది. ఈ గ్రంథంలోని కొన్ని అధ్యాయాల్ని రచయిత మౌఖికంగా మాట్లాడగా ఇతరులు వ్రాసుకొన్నవి కావడం చేత వాటి సమయం, సందర్భోచితి అర్థం కాక అయోమయం తలెత్తుతుంది. మఱికొన్ని ఘట్టాలు లోకోత్తరమైన మార్మికతతో కూడుకొన్నవి.

## కాలజ్ఞాన ప్రతులు ఎక్కడ ఉన్నవి

బ్రహ్మంగారి కాలజ్ఞాన తాళపత్ర గ్రంథాలు ప్రధానంగా కందిమల్లయ పల్లెలో బ్రహ్మం గారి సమాధిదగ్గర చెక్క పెట్టెలో, ముడుమాల గ్రామంలో సిద్ధయ్యమఠంలో గర్భగుడిలో బ్రహ్మంగారి పాదుకల చెంత చెక్క పెట్టెలో, కడప జిల్లా నగరిపాటిలో రంగరాజు మఠంలోని గర్భగుడిలో ఉండి ఈ మూడు ప్రతులూ నిత్య పూజలందుకొంటున్నాయి.



# అచ్చమ్మకు చెప్పిన కాలజ్ఞానం



- ★ దుర్మార్గులే రాజులుగా మారతారు. మంచిప్రవర్తన కలవారు భయంకర కష్టాలు అనుభవించి హీనంగా మరణిస్తారు.
- ★ మతకలహాలు పెరిగి ఒకర్నొకరు చంపుకుంటారు.
- ★ అడవి మృగాలు అడవులలోనుంచి గ్రామాలు, పట్టణాలలోనికి ప్రవేశిస్తాయి మానవులను చంపుతాయి.
- ★ నీళ్ళతో దీపాలను వెలిగిస్తారు.
- ★ ఇతర దేశీయులు వచ్చి భారత దేశాన్ని పరిపాలిస్తారు.
- ★ మాచర్లలోని రాజులందరూ ఒక స్త్రీ చేత తన్నుకులాడి మరణిస్తారు.

నిత్ర 2021 క్యాలెండర్ నిత్ర తెలుగు క్యాలెండర్

# కడప నవాబుకు చెప్పిన కాలజ్ఞానబోధ



నేను శ్రీ వీర భోజుండనై ఈ ప్రపంచంలో ఉద్భవిస్తాను. ఈ కలియుగంలో 5000 సంవత్సరములు గడిచేసరికి దుష్టశిక్షణ, శిష్టరక్షణకై వస్తాను. ఈ లోపుగా సంభవించే కొన్ని పరిణామములను తెలియపరుస్తున్నాను విను.

★ ఉప్పుకొండూరులో ఊరి చెరువు కింద ఉత్పాతాలు పుడతాయి. నిజాయితీతో వ్యాపారం చేసే వర్తకులు క్రమంగా నశించిపోతారు.

నిత్య 2021 క్యాలెండర్ నిత్ర తెలుగు క్యాలెండర్
bit.ly/telugucalendar2020


# బనగానపల్లె నవాబుకు చెప్పిన కాలజ్ఞానం

బ్రహ్మంగారు నవాబుకు కొన్ని సంగతుల గురించి వివరించాడు. ఆయన చెప్పిన వాటిలో కొన్ని ముఖ్యమైనవి.

- విచిత్రమైన ఈత చెట్టొకటి పుట్టి రాత్రులు నిద్ర పోతుంది. పగలు మళ్ళీ లేచి నిలబడుతుంది. ఇలా ఎనిమిది సంవత్సరాలు జరిగిన తర్వాత ఆ చెట్టు నశిస్తుంది. ఇది మొదలు దేశంలో తీవ్రమైన కరవు ఏర్పడుతుంది.
- కలియుగంలో 5097 సంవత్సరంలో ఎన్నో విశేషాలు జరుగుతాయి. ఆ దాత్రు నామ సంవత్సరంలో అనేక ఊళ్ళల్లో రూపాయికి చారెడు బియ్యం అమ్ముతారు. జనులు అరచి అరచి చస్తారు.
- 5000 సంవత్సరానికి వచ్చేసరికి గరిమిరెడ్డి అచ్చమ్మ వంశంలో ఎవ్వరూ మిగలరు. ఈ వంశానికి ఉన్న ఆస్తి అయిన గోవుల మందలో ఒక్క గోవు కూడా మిగలదు.
- బనగానపల్లె నవాబు పాలన క్రమంగా నాశనమైపోతుంది. అతనికి వచ్చే ఆదాయం క్షీణిస్తుంది.
- బ్రహ్మంగారు కాలజ్ఞానం చెప్పడం పూర్తయిన తర్వాత ఆయనకు 70 ఎకరాల భూమిని తన కానుకగా ఇచ్చాడు నవాబు.

నిత్ర తెలుగు క్యాలెండర్

# పుష్పగిరి వాసులకు చెప్పిన కాలజ్ఞానం



నిత్య తెలుగు క్యాలెండర్
bit.ly/telugucalendar2020

# కర్నూలు నవాబుకు జ్ఞానబోధ




★ క్రోధనామ సంవత్సరంలో మార్గశిర శుద్ధ పంచమి సోమవారంలో పునర్వసు నక్షత్ర కర్కాటక లగ్నంలో వీరభోగ వసంతరాయుడిగా నేను వచ్చే సమయంలో దక్షిణాన వినాశనకరమైన గొప్ప నక్షత్రం ఉద్భవించి అందరికీ కనిపిస్తుంది.

★ చండిపూర్, అలంపూర్ స్థలములలో ఉత్పాతములు పుడతాయి. ఆ ప్రాంతంలో పాలెగాళ్ళు తమలో తాము కలహించుకుని చెడి భ్రష్టులై పోతారు.

నిత్య 2021 క్యాలెండర్ నిత్ర తెలుగు క్యాలెండర్
bit.ly/telugucalendar2020

# పాంచాననం వారికి చెప్పిన కాలజ్ఞానం



నిత్య 2021 క్యాలెండర్
నిత్య తెలుగు క్యాలెండర్
bit.ly/telugucalendar2020

- విజయనగర వైభవము నశిస్తుంది.
- కాశీక్షేత్రం మండలం రోజులు పాడుపడిపోతుంది.
- "గోదావరి నది పన్నెండు రోజులు ఎండిపోయి తిరిగి పొంగి పొర్లుతుంది.
- వెంకటేశ్వరుని కుడిభుజం అదురుతుంది.
- మంగళగిరిలో వైష్ణవుల మధ్య కలహాలు చెలరేగుతాయి.
- కర్ణాటక దేశంలో దేవాలయాలను తురకలు ధ్వంసం చేస్తారు.
- కుక్కలు గుఱ్ఱాలను చంపుతాయి. ఆకాశం నుండి చుక్కలు రాలిపడతాయి.
- నేల నెత్తురుతో తడిచిపోతుంది.
- చనిపోయిన వారి ఎముకలు గుట్టలుగా పడి వుంటాయి.
- దుష్టశక్తులు విజృంభిస్తాయి. అందువల్ల జననష్టం జరుగుతుంది.
- కాకులు కూస్తాయి. నక్కలు వూళలు వేస్తాయి. ఫలితంగా ప్రజలు మరింతమంది గుంపుగా మణిస్తారు.
- కొండవీటి రాతిస్థంభం కూలిపోవటం తథ్యం.

నిత్య తెలుగు క్యాలెండర్

# తన గత జన్మల గురించి చెప్పిన బ్రహ్మేంద్రస్వామి



ఒకరోజు సిద్దయ్య స్వామికి సేవ చేస్తూ "స్వామీ! మీకు గతంలో కొన్నిసార్లు త్రేతా, ద్వాపర యుగాలలో కూడా జన్మించారని నాకు తెలిపారు. మీ పూర్వ జన్మల వివరాలను గురించి నాకు వివరిస్తారా?" అని అడిగాడు.

"నా గతజన్మల గురించిన వివరములు రహస్యములే అయినా, నీకు మాత్రం వివరించగలను" అని తన పూర్వ జన్మల గురించి చెప్పటం ప్రారంభించారు బ్రహ్మేంద్రస్వామి.

నిత్ర 2021 క్యాలెండర్
నిత్ర తెలుగు క్యాలెండర్
bit.ly/telugucalendar2020

# గోవిందమ్మకు జ్ఞానబోధ



నిత్య 2021 క్యాలెండర్
నిత్య తెలుగు క్యాలెండర్
bit.ly/telugucalendar2020

# సమాధికి ముందు కాలజ్ఞానము



★ "నేను పుట్టబోయే సమయంలో అనేక నక్షత్రాలు భూమిపైకి రాలతాయి. ఏడు గ్రామాలకు ఒక గ్రామమవుతుంది. అంటే ప్రాణనష్టం జరుగుతుంది. ఆ సమయంలో లక్షలాది పశువులు మరణిస్తాయి. ధూమకేతువు అనే నక్షత్రం పుడుతుంది.

★ చిన్న చిన్న పాలెగాళ్ళ సామ్రాజ్యాలు అంతమైపోతాయి. ఎర్ర బోయీల జీవన విధానాలను వీరు అనుసరిస్తారు.

నిత్య 2021 క్యాలెండర్ నిత్య తెలుగు క్యాలెండర్
bit.ly/telugucalendar2020

కలసి, వారికి అంతర్య బుద్ధులు కల్పిస్తాను. అక్కడి నుండి శాలివాహనశకం 5407 సంవత్సరము నాటికి, సరిగా పింగళనామ సంవత్సరంలో భయంకరమైన కొట్లాటలు ప్రారంభమవుతాయి.

★ కాళయుక్త నామ సంవత్సరం వరకూ, ఉత్తరదేశాన పోట్లాటలు విపరీతంగా జరుగుతాయి.

★ ఆనందనామ సంవత్సరంలో మార్గశిర బహుళ అష్టమీ గురువారం మల్లికార్జునుడు భ్రమరాంబా సమేతంగా వింధ్య పర్వతానికి చేరతాడు.


★ రక్తాక్షినామ సంవత్సరంలో విజయవాడకు వచ్చి, అక్కడ పోతులూరి వారి కన్యను పెళ్ళాడి, పట్టాభిషిక్తుడనవుతాను.

★ దుర్ముఖినామ సంవత్సరం, కార్తీక శుద్ధ చతుర్ధశి మొదలుకొని, దుష్ట నిగ్రహం ఆరంభిస్తాను. నేను వచ్చేసరికి కలియుగ ప్రమాణం 4094 అవుతుంది.

★ నా భక్తులయిన వారును సదా నమ్మి **"ఓం హ్రీమ్ క్లీం శ్రీం శివాయ పరబ్రహ్మణే నమః"** అను బీజ సంపుటమైన మహా మంత్రమును ఎప్పుడూ పలుకుతుంటే, వారికి నేను మోక్షం ప్రసాదిస్తాను.

నిత్య తెలుగు క్యాలెండర్

# ఇప్పటి వరకు జరిగినవిగా భావిస్తున్న కాలజ్ఞాన విశేషాలు




నిత్ర 2021 క్యాలెండర్
నిత్ర తెలుగు క్యాలెండర్
bit.ly/telugucalendar2020


# బ్రహ్మం గారి మఠం



బహ్మంగారిమఠం శ్రీ వీరబ్రహ్మేందస్వాములవారు 1693 వ సంవత్సరం వైశాఖ శుద్ధదశమి నాడు సజీవసమాధిలో ప్రవేశించారు. ఆ సమాధిపై తరువాతి కాలంలో భక్తులు గుడి నిర్మించారు. గర్లగుడిలో స్వాములవారి జీవసమాధి ఒక్కటే ఉంది. ఎదురుగా, బ్రహ్మంగారి మూడవ కుమారుడు పోతులూరయ్య, ఆయన భార్య పార్వతమ్మ చివరగా బ్రహ్మంగారి భార్య గోవిందమ్మ గార్ల సమాధులున్నాయి. గర్భగుడిలో సజీవసమాధి పై తాళపత్ర గ్రంథం ఒక వెండి పెట్టెలో భద్రపరిచారు.

నిత్య 2021 క్యాలెండర్ నిత్ర తెలుగు క్యాలెండర్
bit.ly/telugucalendar2020


# పోలేరమ్మచే నిప్పుతెప్పించిన రచ్చబండ



కందిమల్లయ్యపల్లెలో గ్రామస్తులు జాతర చేయాలనుకొని చందాలు సేకరిస్తూ వీరయ్యను కూడా తీరువా ఇమ్మని అడిగారు. తన దగ్గర ఏమీ లేదన్నాడు. రచ్చబండ వద్దకు వచ్చి సమాధానం చెప్పమన్నారు. పోలేరమ్మ ప్రతిమను ఉంచిన రచ్చబండ వద్ద గ్రామపెద్దలు కూర్చున్నారు. గ్రామ పెద్ద చుట్ట అంటించుకునేందుకు నిప్పుకొరకు వెతికాడు. అది గమనించిన వీరయ్య పోలేరీ నిప్పు తీసికొనిరా అన్నాడు. మట్టి ప్రతిమ బాలిక రూపంలో ప్రత్యక్షమై వైరాల మూకుడులో నిప్పు తెచ్చింది. గ్రామస్థులు ఆశ్చర్యపోయారు. వీరయ్య మహిమాన్వితుడని తెలుసుకున్నారు. అప్పటి నుండి వీరబ్రహ్మంగా పిలువబడ్డారు. పోలేరమ్మతో నిప్పు తెప్పించిన స్థలమే రచ్చబండ. ఇది బ్రహ్మంగారు నివసించిన గృహమునకు దక్షిణ దిశలో 100 అడుగుల దూరంలో ఉంది. బ్రహ్మంగారి స్వగృహాన్ని దర్శించిన యాత్రికులు ఈ రచ్చబండను దర్శిస్తుంటారు.

నిత్ర 2021 క్యాలెండర్ నిత్ర తెలుగు క్యాలెండర్


# ఈశ్వరీదేవి తపస్సు చేసిన గుహ



బ్రహ్మంగారి మఠంలో జేజినాన్న సమాధికి, తండ్రి సమాధికి పూజలు చేస్తూ సమీపములోని సింగరాయకొండ సమీపంలోని ఒక గుహలో ఈశ్వరీదేవి కొంత కాలం తపస్సు చేసింది. బ్రహ్మం గారిమఠం నుండి దాదాపు 4 కి.మీ. దూరములో పడమటి వైపున శింగరాయ దేవాలయము సమీపంలో ఈ గుహ ఉంది. చాలా ఇరుకైన గుహ, మోకాళ్లపై ప్రాకుతూ లోపలకు వెళ్లాలి. టార్చిలైటు వెలుగు సహాయంతో కొందరు సందర్శకులు లోపలకు వెళ్లి వస్తుంటారు. అప్పుడప్పుడు కొందరు సాధువులు అక్కడ తపస్సు చేసుకుంటుంటారు. వచ్చే యాత్రికులకు సౌకర్యంగా ఉండేందుకు గ్రామస్తులు కొందరు అక్కడి గుహ వద్ద నీటి సౌకర్యం కల్పించి, కొండపైకి ఎక్కుటకు తాపలు నిర్మించి అభివృద్ధి పరచారు. కష్టమే అయినా అతి తక్కువ మంది ఈ గుహను దర్శిస్తూ వుంటారు.

నిత్య తెలుగు క్యాలెండర్

# కాలజ్ఞానం వ్రాసిన గుహ రవ్వలకొండ



బనగానపల్లెకు మూడు కి.మీ. దూరములో ఉంది రవ్వల కొండ. ఇక్కడే బ్రహ్మం గారు అచ్చమ్మగారి గోవులను కాసింది. ప్రతిరోజు రవ్వల కొండలో గిరిగీచి ఆ గీత మధ్యలో ఆవులు మేస్తూ ఉండగా స్వాముల వారు ప్రక్కనే ఉన్న గుహలలో కాలజ్ఞానం వ్రాసేవారు. రవ్వలకొండపై ఇప్పటికి గడ్డికూడా మొలవదు. అయినా స్వామివారి మహిమతో ఆగిరి మధ్యలోనే ఆవులకు సరిపడా పచ్చిమేత మొలిచేది. నిండుగా మేసే ఆవులు దండిగా పాలు ఇచ్చేవి. స్వామి తిరిగిన కొండ రవ్వలకొండ పరమ పవిత్రమైన స్థలం. బనగానపల్లె వెళ్లిన ప్రతివారు రవ్వలకొండ వెళ్లి వస్తారు.

నిత్య తెలుగు క్యాలెండర్

# గోవింద వాక్యాలు



బ్రహ్మంగారి కాల జ్ఞాన గ్రంథంలో 221వ పుటనుండి చివరి వరకూ ఉన్న గోవింద వాక్యాలు మొత్తం 326 ఉన్నాయి. స్వామి వారు కాల జ్ఞానాన్ని పద్యాల రూపంగ వ్రాసారు. ఈ గోవింద వాక్యాలు జన శ్రుతిలో గోవిందవచనాలు, గోవిందనామాలు, అని వ్యవహరింపబడుతున్నాయి.

నిత్య 2021 క్యాలెండర్
నిత్య తెలుగు క్యాలెండర్
bit.ly/telugucalendar2020

# జీవైక్య బోధ



(ఇది జీవాత్మ పరమాత్మలో ఐక్యమవటాన్ని తెలియచేస్తుంది.
బ్రహ్మగారు రచించిన కాలజ్ఞానంలో ఇది ఒక భాగం)

నిత్ర తెలుగు క్యాలెండర్
bit.ly/telugucalendar2020

వ్యావహారిక భాషంలో మౌఖికంగా కొనసాగిన వీర బ్రహ్మంగారి తత్వాలను తొలిగా పరిమి వీరాచార్యులు 19 వశతాబ్ది చరమభాగంలో సేకరించి లిఖితబద్ధం చేశారు. ఇవి **"పోతులూరివీరబ్రహ్మంగారి కాలజ్ఞాన తత్వములు"** అనే పేరుతో ముద్రించబడ్డాయి. దీనిలో బ్రహ్మంగారు, సిద్ధయ్య, ఆగంటి లక్ష్మప్ప, నాసరయ్య, చలమయ్య, నరసింహదాసు గారి తత్వాలు వున్నాయి. పరమాత్మ బోధను ప్రధానంగా ఇవి వివరిస్తాయి.

పోతులూరి వీర బ్రహ్మంగారి కాలజ్ఞానతత్వాలు జానపదులకు పెద్ద బాలశిక్ష వంటివి. పోతులూరి వీర బ్రహ్మంగారి ప్రసిద్ధి చెందిన తత్వం.

**నందామయా గురుడ నందామయా**
**ఆనంద దేవికే నందామయా - ॥ నం ॥**
**తాడి చెట్టుక్రింద తాబేలుపుడుతుంది**
**దేశమంటా కరువు వచ్చేనయా - ॥ నం ॥**
**అత్తలకు పీటలు**
**కోడలకి మంచాలు**
**కొడుకు తల్లిని కట్టి కొడతాడయా - ॥ నం ॥**
**రాచూరి దగ్గర రాతి బసవన్నలు**
**రంకె వేసే కాల మొస్తుందయా**
**కుక్కతోకాపట్టి గోదారీదితే**
**కోటిపల్లీకాడ తేలేనయా- ॥ నం ॥**
**వీరబ్రహ్మంగారు వీధమ్మటొస్తారు**
**వీధీధికిద్దరిని కంటారాయా -**

నిత్య తెలుగు క్యాలెండర్